

బీఆర్‌ఎస్‌లో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అభ్యర్థి గాంధీ



ఎన్నికల ప్రచారంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి తదితరులు

ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా..

మియాపూర్ : మియాపూర్‌లోని జేపీనగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ సోమవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్‌ఎస్ పార్టీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటువేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ ఇస్తున్న హామీలను ప్రజలను నమ్మి మోసపోవద్దన్నారు. కేవలం అధికారం పొందాలనే కాంక్షతోనే అసాధ్యపు హామీలను గుప్పిస్తున్నారని మండిపడ్డారు. మరోమారు ఆశీర్వదించి గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

పార్టీ అభివృద్ధికి పాటుపడాలి..

హఫీజ్‌పేట్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్, యూత్ కాలనీలకు చెందిన బీజేపీ కార్యకర్తలు మంగళవారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు ముఖ్యమని వారందరిని కంటికిరెప్పలా చూసుకుంటానన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ నుంచి భారీగా యువత బీఆర్‌ఎస్‌లో చేరుతుండడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్‌ఎస్ విజయమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. సైనికుల్లా పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు.

బొటానికల్ గార్డెన్‌లో ప్రచారం

గచ్చిబౌలి: బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ విజయం కోసం ఆయన సతీమణి శ్యామలాదేవి, కుమారుడు పృథ్వీగాంధీ, కోడలు భార్గవి కొత్తగూడలోని బొటానికల్ గార్డెన్స్‌లో ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని, గాంధీని మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా వాకర్స్‌కు బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. బీఆర్‌ఎస్ గెలిస్తే దశలవారీగా పెన్షన్ల పెంపు, రూ.400కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం, ఆరోగ్యశ్రీ గరిష్ఠ పరిమితి రూ.15 లక్షలకు పెంపు, పేద మహిళలకు ప్రతినెలా రూ.3వేలు ఇస్తారని చెప్పారు.

సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్, ఆల్విన్‌కాలనీ ఫేజ్ 1, మాధవరం నగర్, కమల ప్రసన్ననగర్‌లలో బీఆర్‌యస్ పార్టీ అభ్యర్థి అరెకపూడి గాంధీ మంగళవారం కార్పొరేటర్ రోజాదేవి రంగారావుతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్‌యస్ పార్టీకి శ్రీరామరక్ష అని, విజయం తథ్యమన్నారు.



వివేకానందనగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో గాంధీ తదితరులు



పార్టీ కార్యాలయం ప్రారంభం

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలో ఏడిఆర్ ఎస్టేట్స్‌లో బీఆర్‌యస్ పార్టీ డివిజన్ కార్యాలయాన్ని శేరిలింగంపల్లి అభ్యర్థి అరెకపూడి గాంధీ, కురమయ్యగారి కొండల్‌రావు, దామోదర్‌రావు, స్థానిక కార్పొరేటర్ రోజాదేవితో కలిసి మంగళవారం ప్రారంభించారు. అనంతరం రిక్షాపుల్లర్స్ కాలనీ, రామకృష్ణనగర్, వెంకటేశ్వరనగర్, వీకర్ సెక్షన్, ఆల్విన్‌కాలనీ, మాధవరం కాలనీ, కమల ప్రసన్ననగర్‌లలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నుంచి బీఆర్‌యస్‌లో చేరిన కె. శ్రీకాంత్, మధు, ఆయన మిత్రమండలికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించాలి

మియాపూర్ : నియోజకవర్గంలో ఎమ్మెల్యే గాంధీ చేసిన అభివృద్ధిని చూసి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. చందానగర్ డివిజన్ పరిధిలోని పిఎనగర్, హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీలలో పార్టీ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో ప్రచారం చేశారు. కార్యక్రమంలో రఘుపతిరెడ్డి, పులిపాటి నాగరాజు, ధనలక్ష్మి, భిక్షపతి, రామ్‌చందర్, అక్బర్‌ఖాన్, యూసుఫ్, వెంకట్‌రావు, దేవేందర్, అవినాష్, ఉదయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిక

కూకట్‌పల్లి: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత మధు ముదిరాజ్, వ్యాపారవేత్త శ్రీకాంత్‌గుప్తలు మంగళవారం బీఆర్‌యస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గాంధీ, స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుల ఆధ్వర్యంలో సుమారు 50 మంది నాయకులు, యువకులు బీఆర్‌యస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, డివిజన్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు నాయినేని చంద్రకాంత్‌రావు, గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, మొలుగు హిమగిరిరావు, లక్ష్మీనర్సయ్య, హరనాథ్, కార్తీక్‌రావు, ఉపేందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం తథ్యం





భారీ ర్యాలీలో బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై, అభ్యర్థి రవికుమార్‌యాదవ్, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

- పార్టీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై
- శేరిలింగంపల్లిలో భారీ ర్యాలీ

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి, తారానగర్ రోడ్లు బీజేపీ నాయకుల ర్యాలీలు, నినాదాలతో దద్దరిల్లిపోయాయి. బీజేపీ తమిళనాడు అధ్యక్షుడు అన్నామలై ఎన్నికల ప్రచారం నిమిత్తం శేరిలింగంపల్లికి రాగా అతనికి చేవెళ్ళ మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్, పార్టీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఆదర్శనగర్‌లోని విజయదుర్గాదేవి ఆలయంలో అభ్యర్థి రవికుమార్‌యాదవ్, అన్నామలై తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. శేరిలింగంపల్లిలోని అలిండ్ వద్ద ఆరంభమైన ర్యాలీ గుల్‌మోహర్‌పార్కు, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి, లింగంపల్లి, తారానగర్ మార్కెట్ మీదుగా చందానగర్‌లోని క్రిస్టల్ గార్డెన్‌కు చేరుకున్నారు.

తమిళంలో మాట్లాడిన అన్నామలై..

శేరిలింగంపల్లిలోని తమిళులు ఎక్కువగా నివసించే లింగంపల్లి, తారానగర్ ప్రాంతంలో అన్నామలై కొద్దిసేపు తమిళంలో మాట్లాడారు. అందరికీ వనక్కం అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలో రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితేనే రాష్ట్రం మరింత అభివృద్ధి సాధిస్తుందన్నారు. శేరిలింగంపల్లిలో యువకుడైన రవికుమార్‌యాదవ్‌ను గెలిపిస్తే నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నవతారెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ఆదర్శనగర్‌లో ర్యాలీలో మాట్లాడుతున్న అన్నామలై. చిత్రంలో బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

రవికుమార్ సోదరి విజయలక్ష్మి ప్రచారం

గచ్చిబౌలి: బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్ విజయం కోసం ఆయన సోదరి విజయలక్ష్మి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ, మహిళా ఓటర్లను కలిసి బొట్టుపెట్టి బీజేపీ కమలం పువ్వుగుర్తుకు ఓటు వేయాలని కోరారు. మంగళవారం కొండాపూర్ డివిజన్, మాదాపూర్ బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని సాగించారు.

నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలి

రాయదుర్గం: బీజేపీ శేరిలింగంపల్లి అభ్యర్థి రవికుమార్‌యాదవ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గచ్చిబౌలి డివిజన్‌లోని టెలికామ్‌నగర్, రాజీవ్‌నగర్‌కాలనీవాసులతో ఆయన మంగళవారం ప్రచారంపై సమీక్ష నిర్వహించారు. నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ఆ పార్టీ గల్లీ చోటామోటా నాయకుల జేబుల్లోకి వెళుతున్నాయన్నారు. ప్రతి సంక్షేమ పథకానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులేనని ఆయన పేర్కొన్నారు. పార్టీ గెలుపునకు కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా సంయుక్త కార్యదర్శి డి రవీందర్‌రెడ్డి, నాయకులు వసంతకుమార్‌యాదవ్, శ్రీరాములు, రాణి, తిరుపతి, నర్సింగ్‌నాయక్, రాజు, శ్రీను, నరేందర్‌రెడ్డి ,డివిజన్ నాయకులు, టెలికామ్‌నగర్, రాజీవ్‌నగర్ వాసులు పాల్గొన్నారు.



కొండాపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న రవికుమార్ సోదరి విజయలక్ష్మి



పార్టీ నాయకులతో మాట్లాడుతున్న గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



మాధవరంనగర్‌లో ప్రచారంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్



మార్తాండనగర్‌లో.. జగదీశ్వర్ గౌడ్, జైపాల్, మహిపాల్ యాదవ్ తదితరులు

6 గ్యారంటీలను కాంగ్రెస్ అమలు చేస్తుంది

పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్

ఆల్విన్‌కాలనీ: మాధవరంనగర్‌లో శేరిలింగంపల్లి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేసి గెలింపించాలని కోరారు. అదే విధంగా జగదీశ్వర్‌గౌడ్‌కు మద్దతుగా పార్టీ సీనియర్ నాయకులు బాషిపాక యాదగిరి మాదిగ వెంకటేశ్వరనగర్‌లో ప్రచారం చేశారు.

హస్తం గుర్తుకు ఓటు వేయండి

హఫీజ్‌పేట్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని మార్తాండనగర్, ప్రేమ్‌నగర్‌లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్, నాయకుడు జెరిపాటి జైపాల్, కంటెస్టెడ్ కార్పొరేటర్ మహిపాల్ యాదవ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఏ ఇంటికి వెళ్ళినా మహిళలు హారతులతో స్వాగతం పలుకుతున్నారన్నారు. రాష్ట్ర మహిళలకు, పేదలకు కాంగ్రెస్ మ్యానిఫెస్టో 6 గ్యారంటీలు చాలా ఆమోదయోగ్యంగా ఉన్నాయన్నారు. స్వచ్ఛందంగా మహిళలు, వృద్ధులు, యువకులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి అందరం మద్దతు పలికి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

పార్టీలో చేరికలు...

చందానగర్ డివిజన్ పరిధిలోని కెఎస్‌ఆర్ కాలనీకి చెందిన సీనియర్ నాయకులు రవీంద్రనాథ్, అరెకపూడి ప్రసాద్, కోటేశ్వర్‌రావు, లింగారెడ్డి, రామ్ మోహన్‌రావులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేస్తామన్నారు.



కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్‌నగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్, మహిపాల్ యాదవ్



చందానగర్ డివిజన్.. కెఎస్‌ఆర్ కాలనీలో పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్



వెంకటేశ్వరనగర్‌లో కాంగ్రెస్ ప్రచారం

పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేసిన పోలీసులు

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో మంగళవారం శేరిలింగంపల్లి ఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలో పోలీసులు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేశారు. ఈ కార్యక్రమాన్ని ఆయన స్వయంగా ఇతర అధికారుల సహకారంతో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా 126 మంది పోలీసులు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను వేశారు. ఎన్నికల విధులు నిర్వహించే అవకాశం ఉండడంతో వారికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించిన విషయం తెలిసిందే.



పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేస్తున్న పోలీసులు, పర్యవేక్షిస్తున్న శేరిలింగంపల్లి ఆర్‌ఓ శ్రీనివాస్‌రెడ్డి

బీఆర్‌ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం

- ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాం
- మరిన్ని అభివృద్ధి పనులు చేపడతాం
- కాంగ్రెస్, బీజేపీలను విశ్వసించొద్దు
- బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి స్ఫూర్తివంతంగా నిలిచాయని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఆయా కాలనీలలో మంగళవారం రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే బొల్లారం మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పించడంతో పాటు ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యను పరిష్కరించినట్లు వివరించారు. అరచేతిలో వైకుంఠం చూపించే కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించవద్దని కోరారు. అనంతరం కాంగ్రెస్ కౌన్సిలర్ పులగుర్ల సంతోషమహేందర్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజాబాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిపాల్‌రెడ్డి సమక్షంలో చేరికలు

పటాన్‌చెరు: మండల పరిధిలోని పెద్దకంజర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్‌యాదవ్, మహేష్‌యాదవ్, శంకర్‌యాదవ్, సాయియాదవ్ తదితరులు బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



జిన్నారం: రోడ్‌షోలో పాల్గొన్న బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు

అన్నివర్గాల ప్రజలకు న్యాయం

రామచంద్రాపురం (పటాన్‌చెరు): అన్నివర్గాల ప్రజలకు సీఎం కేసీఆర్ సమన్యాయం చేస్తున్నారని బీఆర్‌ఎస్ అభ్యర్థి మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం భెల్ కాలనీలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వేర్వేరుగా వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ కృషి చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా హైదరాబాద్ నగరంలో బ్రాహ్మణ భవనాన్ని నిర్మించామని గుర్తు చేశారు. కార్యక్రమంలో జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రామారావు దేశ్పాండే, బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాజేశ్వరశర్మ, నాయకులు రాఘవశర్మ, చంద్రబాబు మురళీకృష్ణ, వంశీ, ఫణి, అన్నాజీ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఇంటింటి ప్రచారం

పటాన్‌చెరు టౌన్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఆ పార్టీ జిల్లా నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు పట్టణంలో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మధుసూదన్ రెడ్డి, విఠల్‌రెడ్డి, వెంకట్‌రావు, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

విభిన్న సంస్కృతులకు నిలయం

పటాన్‌చెరు: మినీ ఇండియాగా పేరొందిన పటాన్‌చెరు నియోజకవర్గంలో నివసిస్తున్న అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ బిడ్డలేనని, విభిన్న సంస్కృతులకు నిలయం పటాన్‌చెరు అని మహిపాల్‌రెడ్డి అన్నారు. ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం, ఛట్‌పూజ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణ శివారులోని ఎల్లంకి కళాశాల సమీపంలో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమానికి మహిపాల్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్న ఊరిని విడిచిపెట్టి జీవనోపాధి కోసం పటాన్‌చెరు నియోజకవర్గానికి తరలివచ్చిన ప్రతి ఉత్తర భారతీయుడిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. అనంతరం భోజ్‌పురి నటుడు కేసరి లాల్‌యాదవ్, గాయకుడు అక్షరసింగ్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సత్యనారాయణ, మనోజ్‌కుమార్, సీనియర్ నాయకులు గాలి అనిల్‌కుమార్, శంకర్‌యాదవ్, సపానదేవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, గూడెం విక్రమ్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఉత్తర భారతీయుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సందీప్‌శా, జైకిషన్, రవి, సంజయ్‌సింగ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



ఛట్ పూజ కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ఉత్తరాదీలు



బ్రాహ్మణ వనభోజన కార్యక్రమంలో మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు డివిజన్‌లో ప్రచారం చేస్తున్న ఆర్‌ఎస్ జిల్లా నాయకుడు విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు